విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 06 సెప్టెంబరు 2025 8 పేజీలు

విద్యతోనే సామాజిక, ఆర్థిక, ప్రాంతీయ

అసమానతలు రూపుమాపాలి

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : సామాజిక,ఆర్థిక,ప్రాంతీయ అసమానతలన్నీ విద్యతోనే రూపుమాపగలమని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. గురుపూజోత్సవం విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కాపు కళ్యాణ మండపంలో జరిగింది. జ్యోతి వెలిగించి ఉపాధ్యాయుల దినోత్సవాన్ని కలెక్టర్ ప్రారంభించారు. 33 మంది ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు పురస్కారాలతో పాటు సన్మానం చేశారు. ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను వివరిస్తూ వివిధ పాఠశాలల విద్యార్థినీలు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. నైపుణ్యం, విద్యావంతులైన ఉపాధ్యాయులు ఉండడంతోనే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయన్నారు. విద్య జీవన స్థాయిని మార్చేస్తుందన్నారు. వివిధ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలతో విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. సమాజంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి భారత రాష్ట్రపతిగా ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగం అభివృద్ధికి కృషి చేశారన్నారు. రాజ్యాంగ నిర్మాణ సభలోనూ ఉపాధ్యాయుడైన రాధాకృష్ణన్ రాష్ట్రపతి హోదాలో ఉండి ఆమోదించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన స్ఫూర్తితో నేటి ఉపాధ్యాయులు ముందుకు సాగాలన్నారు. నిరంతరం నేర్చుకునే ఉపాధ్యాయులే విద్యార్థుల జీవితాలను చక్కగా తీర్చిదిద్దగలరని అభివర్ణించారు. ఉపాధ్యాయుల సేవలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని బాపట్ల పార్లమెంట్

మిగతా 2లో ...

కూటమి ప్రభుత్వంలో

అన్నదాతలకు ఇబ్బందులు

వైసీపీ నాయకులు మేరుగ నాగార్జున, కోన రఘుపతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కూటమి ప్రభుత్వంలో అన్నదాతలు అన్ని విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని రైతులకి చేరవలసిన యూరియా కట్టలు కూటమి నాయకుల ఇళ్లల్లోకి చేరుతున్నాయని మాజీ మంత్రి వైసీపీ జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. చరిత్రలో మునుపెన్నడు లేని విధంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. శుక్రవారం బాపట్ల వైసీపీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అసమర్థతతో వ్యవసాయ సాగు తగ్గుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులు ఎరువుల సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని విమర్శించారు. యూరియా సహా ఎరువుల కొరతను రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఖరీఫ్ సీజన్

మిగతా 2లో ...

సమాజానికి దిశా నిర్దేశం గురువులే.. 2లో..

పేదల వైద్యానికి

కూటమి ప్రభుత్వం భరోసా

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

విశాలాంధ్ర - బాపట్ల : పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం భరోసాగా ఉంటుందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణంలో అర్హులైన 26 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం సీఎం సహాయ నిధి నుండి వచ్చిన రూ.16,84,405 విలువ గల చెక్కులను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ శుక్రవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగా నిలుస్తుందన్నారు. అర్హులైన మధ్య తరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

రైతు ద్రోహి టీడీపీ

- కావాలని ఎరువుల కృత్రిమ కొరత
- ఏడు లక్షల మెట్రిక్ టన్నులు వద్దంటూ కేంద్రానికి లేఖ
- మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు అప్పగించేందుకు కుట్ర
- ప్రభుత్వ రంగంలోని మెడికల్ కళాశాలలను నిర్వహించాలి
- ఆరోగ్యశ్రీకి తూట్లు పొడుస్తున్న కూటమి ప్రభుత్వం
- ప్రతి పేదవాడికి ఉచితంగా విద్య వైద్యం అందాలి
- వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో కృత్రిమంగా ఎరువుల కొరతను సృష్టించి టిడిపి ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి తీవ్ర ద్రోహం చేస్తుందని వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ధ్వజమెత్తారు. ఒంగోలులోని వైసీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగం నానా ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది రాష్ట్రంలో 39.5 మెట్రిక్ టన్నుల ఎరువులను వినియోగిస్తే, ఈ ఏడాది కేవలం 32 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు సరిపోతాయని కేంద్రానికి సిఫార్సు చేస్తూ లేఖ రాసింది ఈ కూటమి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. గత ఏడాదితో పోలిస్తే ఏడాది 7 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు కొరత పడుతున్నాయని, దీంతో రైతాంగం ఎరువులు అందక నానా ఇబ్బందులు పడుతున్నారని, ప్రైవేట్ మార్కెట్లో అత్యధిక ధరలు చెల్లించి ఎరువులను వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. అసలే పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, పెట్టుబడి సాయం అందక, పెరిగిన ఎరువుల ధరలతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి రైతులకు అవసరమైన ఎరువులను అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 10 మెడికల్ కళాశాలలను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో నడిపేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిందని, ఇది రాష్ట్రంలోని పేద విద్యార్థులకు, ప్రజలకు తీరని ద్రోహం చేస్తుందని పేర్కొన్నారు. పలు సమస్యలపై ఈనెల 9వ తేదీన ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపి, ఆర్డీవోలకు వినతి పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, వైసిపి ఒంగోలు నియోజక వర్గం ఇన్చార్జ్ చుండూరి రవి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సమాజానికి దిశా నిర్దేశం గురువులే..

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సమాజానికి దిశా నిర్దేశం చేసేది గురువులేనని జాయింట్ కలెక్టర్.ఆర్.గోపాలకృష్ణ అన్నారు. విద్యార్థులను ఉన్నత వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత వారిపై ఉందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో జిల్లా విద్యాధికారి ఏ.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి గురుపూజోత్సవములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇతర అతిథులుగా పాల్గొన్న సంతనూతలపాడు శాసనసభ్యులు. బి.ఎన్. విజయ్ కుమార్, రాష్ట్ర మ్యారీటైం బోర్డు చైర్మన్ . దామచర్ల సత్యనారాయణ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, డిఆర్ఓ బి.చిన ఓబులేసులతో కలిసి తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలవేసి వారు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత విలువలు కలిగిన భావిపౌరులను తయారు చేసేది ఉపాధ్యాయులేనని అన్నారు. ఉపాధ్యాయునిగా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా పని చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఏటా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజ గతిని మార్చేందుకు విద్యే సరైన ఆయుధమన్నారు. గొప్ప మేధావిగా అంబేద్కర్ ఎదగడంలోనూ, గొప్ప పోరాట యోధునిగా అలెగ్జాండర్ నిలవడంలోనూ వారి గురువుల పాత్ర ఎంతో ఉందన్నారు. తన తండ్రి బి.ఎన్. దానం కూడా లెక్చరర్ గా పనిచేశారని ఆయన చెప్పారు. మేయర్ మాట్లాడుతూ విద్యార్థులకు గురువు మాటే వేదవాక్కు అని అన్నారు. ప్రస్తుతం రాజకీయాలలో ఉన్నప్పటికీ ఉపాధ్యాయ వృత్తి నుంచే తాను వచ్చానని, తనలో స్ఫూర్తి నింపేలా ఇప్పటికీ తన చాంబరులో సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటో ఉందన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శుక్రవారం మార్కాపురంలో పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాల్లో ఘనంగా జరిగాయి. జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి మండల విద్యాశాఖాధికారి రాందాస్ నాయక్, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి, ఏవన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్‌అలీబేగ్, కళాశాల డైరెక్టర్ మీర్జా మహ్మద్ మసూద్ ఆలీబేగ్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్, బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌కె మహ్మద్ రఫీ, వీహెచ్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కాలేజీ చైర్మన్ వెన్నా హనుమారెడ్డి, కళాశాల డైరెక్టర్ శంకర్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వెన్నా హనుమారెడ్డికి కళాశాల అధ్యాపకులు, సిబ్బంది శాలువాతో సన్మానించారు. జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ రాజబాబు, ఎం మస్తానయ్య, ఈశ్వరయ్యలు, ఎన్ఎస్ అగ్రికల్చర్ కళాశాలలో కళాశాల డీన్ డీవీఎస్ఆర్ రెడ్డి, అధ్యాపకులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మీడియా సమాజ హితాన్ని కోరే విధంగా పని చేయాలి

- అప్పుడే మీడియా పట్ల ప్రజలలో విశ్వసనీయత
- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

విశాలాంధ్ర-దర్శి : దర్శి పట్టణంలో శుక్రవారం డి టీవీ 24x7 న్యూస్ ఛానల్ దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రారంభిచారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ వ్యక్తుల కోసం వ్యవస్థలను విధ్వంసం చేసే విధంగా మీడియా పనిచేయకూడదని ఆమె హితవు పలికారు. ప్రస్తుతం మీడియాలో రాజకీయాలు ప్రవేశించి సమాజ హితం కోరే వార్తలు కన్నా, వ్యక్తుల ప్రయోజనాల కోసం పనిచేసే పత్రికలు ఛానళ్లు పుట్టగొడుగుల్లా పుట్టుకు రావడం ఆవేదన కలిగిస్తుంది అన్నారు. గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఒక్కరోజు కూడా మీడియాతో మాట్లాడిన పరిస్థితి లేదు. మన 15 నెలల కూటమి పాలనలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖామాత్యులు నారా లోకేష్ బాబు, మన మంత్రులు శాసనసభ్యులు వారంలో ఒకరోజు మీడియాతో మాట్లాడడం, ప్రజల సమస్యలు తెలుసు కోవడం, రాష్ట్ర అభివృద్ధికి పాటు పడడం, సలహాలు సూచనలు తీసుకోవడం చూస్తున్నాం అన్నారు. సమాజం కోసం ప్రజల కోసం డి టీవీ 24x7 ఛానల్ పనిచేయాలని డాక్టర్ లక్ష్మీ యాజమాన్యాన్ని కోరుతూ వారికి ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, కడియాల లలిత్ సాగర్, పురపాలక సంఘం చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఎఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు డి 24 ఛానల్ ఎండి పరమేశ్వర్ రెడ్డి, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ నేతలపై కేసు నమోదు

విశాలాంధ్ర-పొన్నలూరు : రెడ్డి గారి ప్రభుత్వం వస్తే ఒక్కొక్కడికి రప్ప రప్ప , నేడు మీది రేపు మాది అంటూ రెచ్చగొట్టేలా వైసీపీ నేతలు వ్యవహరించిన తీరుపై పోలీసులు కేసు నమోదు చేశారు. వైయస్సార్ వర్ధంతి సందర్భంగా మండలంలోని పై రెడ్డిపాలెం లో వైసీపీ నేతలు కార్యక్రమ నిర్వహించారు. నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆదిమూలపు సురేష్ సహా పార్టీ నేతలు హాజరయ్యారు. అనంతరం గణేష్ విగ్రహం దగ్గర ఊరేగింపుగా బయలుదేరిన వైసీపీ నేతలు రెచ్చగొట్టేలా రికార్డులు పట్టుకొని రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒక్కొక్కడికి రప్ప రప్ప నేడు మీది రేపు మాది అంటూ నినాదాలు కూడా చేశారు. చిన్నారుల చేత కూడా రికార్డులను చేత పట్టించారు. వైసీపీ నేతల వ్యవహార శైలిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వైసీపీ నేతలు వ్యవహరించారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. విచారణ చేపట్టిన పోలీసులు ఏడుగురు వైసీపీ నేతలపై కేసు నమోదు చేశారు. వైసీపీ కన్వీనర్ దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, కది సుధాకర్ రెడ్డి, సిరిగిరి రామకృష్ణారెడ్డి, కదిరి సుధాకర్, కదిరి రవి, కర్ల మస్తాన్, దారా చిన్న రామయ్యులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై అనుక్ తెలిపారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర-పెద్దారవీడు: మండలంలోని దేవరాజు గట్టులో గల ఎన్ఎస్ వ్యవసాయ కళాశాల,ఎన్ఎస్ ఉద్యాన, ఫార్మసి కళాశాల నందు ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్‌వీఎస్ కే రెడ్డి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ, ఉపాధ్యాయుడిగా విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడంతో పాటు భారతదేశానికి కూడా ఎనలేని సేవలు అందించారని, మొదటి ఉపరాష్ట్రపతిగా,రెండవ రాష్ట్రపతిగా ఈ దేశానికి సేవలు అందించారవి, ఆయన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం ఆయన యొక్క జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం జరిగింది అని వివరిస్తూ ,ప్రతి ఒక్కరి జీవితంలో గురువు అనేవారు చాలా ప్రాధాన్యత కలిగిన వారని తల్లి ,తండ్రి తర్వాత గురువుకి ఎంతో ప్రాధాన్యత ఉందని ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

అవార్డు బాధ్యత పెంచింది : అంబటి బ్రహ్మయ్య

విశాలాంధ్ర - సింగరాయకొండ : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యా రంగంలో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా సింగరాయకొండ మండలానికి చెందిన ఉపాధ్యాయులు అంబటి బ్రహ్మయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు లభించడం ఎంతో గర్వ కారణంగా ఉందని, ఈ అవార్డు నా వ్యక్తిగత విజయం కాదని నా విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్యం అందరి సహకారం ఫలితమని అవార్డు మరింత భాద్యత పెంచిందని శు క్రవారం ఒక ప్రత్యేక సమావేశంలో అంబటి బ్రహ్మయ్య అన్నారు.

అన్నదాతలకు ఇబ్బందులు

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్న రైతులకు యూరియా అందుబాటులో లేకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో చూసిన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో లేక రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. ప్రభుత్వం యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని చెప్పటం పట్ల అసహనం వ్యక్తం చేశారు. రైతుసేవా కేంద్రాలు,ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల వద్ద రైతులు ఎరువులు కోసం ఎదురుచూ స్తున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు వెంటనే సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచాలని యూరియా కొరతను వెంటనే నివారించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్,జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవ రెడ్డి, జోగి రాజా,బోలిమేర అనిల్,వడ్డీముక్కల డేవిడ్,తన్నీరు అంకమ్మరావు, మాల్యాద్రి, మండే విజయ్ కుమార్,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అసమానతలు రూపుమాపాలి

(మొదటిపేజీ తరువాయి)

సభ్యులు, పానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రుల కంటే అహర్నిశలు కృషి చేసే వ్యక్తులే ఉపాధ్యా యులన్నారు. అలాంటి విద్యారంగానికి విలువ తెచ్చిన గొప్ప వ్యక్తిగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రాష్ట్రపతిగా ఎదిగిన అలాంటి గొప్ప ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ తెలుగు జాతి వాడని వివరించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని చూసి వారి భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనన్నారు. విద్యార్థుల కొరకు విభిన్న పాత్రలతో చివరి బెంచీలో ఉన్న వారిని సైతం ప్రయోజకులనుగా చేయగల సత్తా ఉపాధ్యాయులకే ఉందన్నారు.నా తల్లిదండ్రులు ఇరువురు ఉపాధ్యాయులు కావడంతో ఐపీఎస్ అధికారిగా ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం లభించిందని తన జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. ఎంపీ ల్యాడ్స్ నుండి ఒక్కొక్క పాఠశాలకు రూ. 10 లక్షలు వెచ్చించి,పది పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్,డిజిటల్ లైబ్రరీలను నిర్మిస్తున్నట్లు చెప్పారు.ప్రతి మండలంలో ఒక్కొక్కటి ఉండేలా నిర్మిస్తామని ఎంపీ తెలిపారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మరిన్ని విషయాలు విద్యార్థులు తెలుసుకునేలా అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

– నవ సమాజాన్ని నిర్మించే నిర్మాణకులు ఉపాధ్యాయులేనని శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత తెలిపారు.దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన సంఘసంస్కర్తలైన మహనీయులను తీర్చిదిద్దిన వారు ఉపాధ్యాయులేనన్నారు.

ఆంగ్ల విద్యతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆ దిశగా విద్యాబోధన చేయాలన్నారు.అమ్మకు వందనం అంటూ విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు.పాఠశాలలను తమ సొంత ఇల్లుగా భావించి విద్యార్థులను తీర్చిదిద్దే దేవాలయాలుగా మారుస్తున్నది ఉపాధ్యాయులేనన్నారు.

– పిల్లలకు విద్యాబుద్ధులతో పాటు ప్రయోజకులను చేసే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులదేనని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.

వినూత్నమైన ఆలోచనలతో విద్యాబుద్ధులు అందించి దేశానికి సంపదను కూర్చేది ఉపాధ్యాయులేనన్నారు.రాష్ట్రపతిగా పనిచేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చారని, నేటి విద్యార్థులకు ఆదర్శప్రాయుడన్నారు.దేశ భవిష్యత్తులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు.చిన్నపిల్లలకు క్రమశిక్షణ,పట్టుదల,నిజాయితీ,సామాజిక స్పృహ వంటి అంశాలపై అవగాహన కల్పించి మంచి పౌరులనుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనన్నారు.

– గురువును మించిన దైవం ఎవరు లేరని ఏపీ చేనేత కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ సజ్జ హేమలత అన్నారు.సమాజాన్ని సత్సమాజంగా మార్చేది, మట్టిగా ఉన్న చిన్నారులను పాత్రలుగా తయారుచేసి దేశానికి అందిస్తున్నది ఉపాధ్యాయులేనన్నారు.విద్యార్థులకు రాధాకృష్ణన్,అబ్దుల్ కలాం స్ఫూర్తిని నింపే గొప్ప వ్యక్తులని వివరించారు.

– అనాగరికత నుంచి మనిషిని నాగరికునుగా మార్చే గొప్ప యోధులు ఉపాధ్యాయులేనని బుడా చైర్మన్ సలగాల రాజశేఖర్ బాబు చెప్పారు.ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచిలన్నారు.విద్యార్థులను తెచ్చిదిద్దే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.అలాంటి వారిని గౌరవించుకోవడం గొప్ప భాగ్యంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో పురుషోత్తం, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి నాగిరెడ్డి, ఆర్డీఓ పి.గ్లోరియా,వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం : బూచేపల్లి

విశాలాంధ్ర కంభం : దారుణ హత్యకు గురైన గాలి బ్రహ్మయ్య కుటుంబసభ్యులకు అండగా ఉంటామని వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు. మండలంలోని దర్గాగ్రామానికి చెందిన వైస్సార్ సీపీ కార్యకర్త బ్రహ్మయ్య గురువారం దారుణహత్యకు గురైన నేపథ్యంలో పోలీసులు మృతదేహాన్ని కంభం ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జి కెపి నాగార్జునరెడ్డితో కలసి అయన శుక్రవారం ఉదయం కంభం ప్రభుత్వ వైద్య శాలకువచ్చారు. మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పార్టీ కార్యకర్త మృతి బాధాకరమని, పోలీసులు నిష్పక్షపాతంగా విచారించి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నారాంబాబు బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి పోలీసులతో మాట్లాడి కేసు వివరాలు తెలుసుకున్నారు. వారివెంట వైస్సార్సీపీ నాయకులు ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన రామసుబ్బయ్య

విశాలాంధ్ర - గిద్దలూరు : సంజీవరాయని పేట సొసైటీ చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య పదవి బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం సుందరం పేటలో జరిగిన ప్రమాణ స్వీకరాచానికి ముఖ్యఅతిథిగా శాసన సభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు ముత్తుముల కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీలో పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు వస్తుందని చెప్పడానికి రామసుబ్బయ్య ఉదాహరణ అన్నారు. సీనియర్ నాయకుడు అయినప్పటికీ తెలుగుదేశం కోసమే కష్ట కాలంలో నిల్ అండగా నిలబడ్డారన్నారు. తనకిచ్చిన అవకాశానికి తెలుగుదేశం పార్టీకి ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షుడిగా సంఘన ప్రతాప్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, జెడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్, మండల బీసీ నాయకులు నంది శ్రీను, ముండ్లపాడు సర్పంచ్ కడియం శేషగిరి, మాజీ సర్పంచ్ గోపాల కృష్ణ, మందగిరి రంగస్వామి, కొండూరి నరసింహులు మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ నవరాత్రులు

విశాలాంధ్ర-ఒంగోలు : గణేష్ నవరాత్రుల్లో భాగంగా స్థానిక కుట్టు బోయిన పాలెంలోని కుట్టు బోయిన ఖాశీ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాలాపూర్ గణనాథుడిని శ్రీ కృష్ణ యాదవ ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు దర్శించుకొని పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కుట్టు బోయిన కోటి యాదవ్, తుమ్మకూరి హనుమంతరావు, దొర యాదవ్, కుట్టు బోయిన వెంకటసుబ్బయ్య యాదవ్, చిన్ని, కుట్టు బోయిన అజయ్ యాదవ్, ఒంటెలు సాయి కృష్ణ యాదవ్, కుట్టు పోయిన వంశీ యాదవ్, కుట్టుబోయిన శీను యాదవ్,కుట్టు బోయిన బలరాం యాదవ్, గుమ్మడి అభినయ్ యాదవ్ గుమ్మడి వెంకటేష్ యాదవ్, తదితరులు పాల్గొని దర్శించుకున్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో దామచర్ల సత్య

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని సాయి శ్రీనివాస కల్యాణ మండపం నందు శుక్రవారం జరిగిన దొడ్డ మహీధర్ రెడ్డి సతీమణి మాధవి సీమంతం వేడుకలో రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ముందుగా దొడ్డా కరుణాకరరెడ్డి కలిసి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడిన అనంతరం దొడ్డా మాదవికి అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసే టీడీపీలోకి చేరికలు

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-సిఎస్ పురం : మండలంలోని చింతపూడి చెన్నప్ప నాయన పల్లి గ్రామాల నుండి వైసీపీ పార్టీని వీడి పలువురు టిడిపి పార్టీలో చేరారు వీరందరినీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు చింతపూడి గ్రామ సర్పంచ్ ముప్పాళ్ళ సరోజనమ్మ, ముప్పాళ్ళ వసంత రాజు లు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు వీరి ఆధ్వర్యంలో గ్రామ టిడిపి నాయకులు గుంటిమడుగు శ్రీనివాస్ వర్మ సహకారంతో చింతపూడి పంచాయతీలో 16 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి గ్రామానికి చెందిన గోగుల వివేక్ షేక్ పెద్ద కాసిం చిన్న కాసిం మౌలాలి పాతర కృపానందం ఎర్రగుడి రత్నం కేసనపల్లి సుందరం ఎర్రగుడి సలోమి రాజు పాతర యోబు జవ్వాజి లక్ష్మీనారాయణ కేసనపల్లి రాజేష్ పాతర ఏలియా ఎర్రగుడి దానియేల్ పాతర అంజితో పాటు మరికొందరు వైసీపీ నుండి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు అలాగే చిన్నప్ప నాయన పల్లి నుండి గొర్రెల సహకార సంఘం జిల్లా అధ్యక్షులు తోడేటి గోపి మాజీ ఎంపీపీ తోడేటి పేద అల్లూరయ్యల ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 13 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు షేక్ రజాక్ షేక్ పెద్ద ఖాజావలి ఖాదరవల్లి షేక్, మీరా సాహెబ్ తమ్మిశెట్టి ఏడుకొండలు తిరుపతయ్య కుమార్ తదితరులు టిడిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై వైసిపి పార్టీ నుండి టిడిపిలోకి వలసలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపూడి గ్రామ టిడిపి అధ్యక్షులు టి గురు కృష్ణ పలువురు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దిసాని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుడు శుక్రవారం నిమజ్జనానికి బయలు దేరారు. నిమజ్జనానికి తరలి వెళ్తుండగా నిమజ్జన కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . పూజ కార్యక్రమంలో సంతనూతలపాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున, పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొమ్మూరి కనకారావు, ఎంపీపీ దంపతులు నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, మేధావుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కంచర్ల సుధాకర్, పార్టీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ పాల్గొన్నారు. అనంతరం నిమజ్జనానికి వినాయకుని బయలుదేరుతున్న వివాహాన్ని సంతనూతలపాడు నియోజకవర్గ ఇంచార్జ్ మేరుగ నాగార్జున డ్రైవింగ్ చేస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో ఉప్పుగుండూరు వైయస్సార్సీపి గ్రామ అధ్యక్షులు మాదాసు రాంబాబు పాల్గొన్నారు.

సూర్య కల్యాణ్ చక్రవర్తికి ఘన సన్మానం

విశాలాంధ్ర-ఒంగోలు : బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెల్స్ కో-కన్వీనర్‌గా నియమితులైన డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తిని ప్రకాశం జిల్లా బీజేపీ శాఖ ఘనంగా సత్కరించింది. ఒంగోలులోని ఇందిరా ప్రియదర్శినిలా కళాశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు భారీ గజమాల వేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రంలో ప్రకాశం జిల్లాకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సూర్య కల్యాణ్ చక్రవర్తికి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. బీజేపీ నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి సెల్స్ – కో కన్వీనర్‌గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌కి, సంఘటన్ మంత్రి మధుకర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మాట్లాడిన బీజేపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాస్ రావు జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు దక్కడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ధారా సాంబయ్య, ప్రకాశం జిల్లా ఇంఛార్జ్ రవిశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు డాక్టర్ జే.వి.నారాయణ, అశోక్ రెడ్డి, అమర సింహం, నాయకులు తోగంటి శ్రీనివాసరావు, యోగయ్య యాదవ్, బోడపాటి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

నేడు టౌన్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - గిద్దలూరు : సాంకేతిక అత్యవసర మరమ్మత్తుల నిమిత్తం మరియు ట్రీ కటింగ్ చేయుస్తున్నారు. పి.ఆర్. కాలనీ కరెంట్ ఆఫీస్‌లో అర్బన్ కాలనీ ఫీడర్ పరిధిలో కరెంట్ ఉండదు. శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు గిద్దలూరు టౌన్ లోని పి.ఆర్ కాలనీ, అర్బన్ కాలనీ, గవర్నమెంట్ హాస్పిటల్, కోర్టు ఏరియా కొంగలవీడు రోడ్, గాంధీ బొమ్మ సెంటర్, విశ్వభారతి స్కూల్ రోడ్, కొప్పువారి స్ట్రీట్, పాండురంగారెడ్డి నగర్, ఏ.బీ.యం ఎస్సిజి పాలెం, వినాయక్ నగర్, లైబ్రరీ శ్రీరామ్నగర్, తాళ్లపల్లి స్టోర్, అగ్గి పెట్ట బజార్ మరియు, వాసవి అపార్ట్మెంట్ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. సాంకేతిక అత్యవసర మరమ్మత్తుల నిమిత్తం మరియు ట్రీ కటింగ్ చేయుస్తున్నారు.

సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ వెల్లంకి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-ఒంగోలు : సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గురుతరమైందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకాశం జిల్లా రీజినల్ మేనేజర్ వెల్లంకి శ్రీనివాసరావు అన్నారు. ఒంగోలులోని బ్యాంక్ రీజనల్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని 50 ఉపాధ్యాయులను సన్మానించారు. ఏర్పాటు చేసిన సభలో ఎస్బీఐ ఆర్.ఎం వెల్లంకి శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖాధికారి ఏ.కిరణ్ కుమార్, ఉప విద్యాశాఖాధికారి డి.చంద్రమౌళీశ్వరరావు, రీజనల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్లు వేదం రాజేష్ బాబు, శ్రీమతి హారతి, రవికుమార్, హెచ్ ఆర్ మేనేజర్ జె.ఎన్.వి.ఎస్.నళినీకాంత్, కె.జానకిరామయ్య,ఎస్బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్ డిప్యూటీ రీజనల్ సెక్రటరీ వేమజాల శ్రీనివాసరావు, ఎస్బీఐఎఓ జోనల్ సెక్రటరీ సీహెచ్ శ్రీనివాసరావు, ఒంగోలు, టంగుటూరు ఏంఈఓలు టి.కిషోర్ బాబు, తన్నీరు బాలాజీ, ఉపాధ్యాయులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. ఆర్.ఎం. వెల్లంకి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు మన మార్గ నిర్దేశకులన్నారు. మన సమాజంలో గురువు పాత్ర ఎంతో ఉందన్నారు. అటువంటి గురువులను సన్మానించుకోవడం మన బాధ్యత అన్నారు. ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో వేతన ఖాతాలు కలిగి ఉంటే ఎన్నో ప్రయోజనాలను కల్పిస్తున్నామన్నారు. వ్యక్తిగత, గృహ, విద్యా రుణాలను త్వరితగతిన మంజూరు చేస్తున్నామని బ్యాంక్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ, భవిష్యత్తు మార్గనిర్దేశకులను తయారు చేసే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఉపాధ్యాయులను సన్మానిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి ధన్యవాదాలు తెలిపారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS, GUNTUR
DISPUTE NO: 47/2024
Between:
M/s Margadarsi Chit Fund Pvt. Ltd, Pep. by its Senior Manager, Arundelpet Branch Guntur .... Disputant
And
MR. Shaik Buran Shareef & Others .... Opponents
Opponent No . 3 :
Mr. Shaik Mahaboob Subhani, S/o. Abdul Kareem, Signal Maintainer, O/o. SSE/Signal/S.C.Railway, Piduguralla (PO&M), Palnadu Dist.
Opponent No . 4 :
Mr. Shaik Ameer Basha, S/o. Mastan Saheb, Head Cashier-II cum Clerk, Union Bank of India, Main road, Opp. Bus Stand, Sattenapalli (PO&M), Palnadu Dist.
Opponent No . 6 :
Mrs. Vunnam Madhavi Latha, W/o. B. Sambasivarao, Sec. Gr. Teacher, Mpl. Primary School, Patel Nagar, Bapatla, Bapatla Dist.
Please take Notice that the above Dispute is filed against Opponents for recovery of amount. The **Opponent No.3,4&6** has not take the court Notices from Hon'ble Depury Registrar of Chits, Guntur. Hence the suit is posted to **09-09-2025** for appearance of you before the Depury Registrar of Chits, Guntur at **10.30 A.M** by person or through an Advocate. if you are fail to attend so, the matter will be heard and decided exparte basis on the material available.
(By the Order of the Hon'ble Deputy Registrar of Chits, Guntur)
Hearting Date : 9-9-2025
FORMAN/SR.BRANCH MANAGER
M/S Margadarsi Chit Fund Pvt.Ltd., Arundelpet Branch, Guntur
9618771325, 9885181858.

ఘనంగా గురుపూజోత్సవం

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని కె.ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా ఉత్తమ సేవలు అందిస్తూ ఎంతోమంది బాలబాలికలను ఉత్తమ క్రీడాకారులుగా తయారు చేసిన ఏ రవికుమార్‌రెడ్డిని మనం ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులను గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి క్రీడా పోటీలలో కబడ్డీ ఆటను ఎంచుకొని ఎంతోమంది క్రీడాకారులను తయారుచేసిన ఏ రవి కిరణ్ కుమార్ రెడ్డిని జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసిన అవార్డును దక్కించుకున్న, టంగుటూరులో ఠాగూర్ చైతన్య హై స్కూల్ నందు చదువుకున్న మా స్నేహితుడు పిడి రవికిరణ్‌కు మా స్నేహితులు సంఘం మనం ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ తరఫున అభినందనలు తెలియజేస్తున్నామని సంఘ సభ్యులు కందుకూరి రాంబాబు ఎస్ కే మాబు సుభాని పులిచెర్ల సురేష్ రెడ్డి ది మాల్యాద్రి వినాయక ప్రసాద్ దేవరపల్లి చంద్ర మద్దిరాల కిరణ్ కుమార్ కోటా ప్రసన్న కుమార్ ఎస్కే బాలిషావలి అభినందనలు తెలిపారు.

టంగుటూరు శ్రీ చైతన్య హై స్కూల్లో

స్థానిక టంగుటూరు పంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ చైతన్య హై స్కూల్ నందు గురుపూజోత్సవ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ వెంకాయమ్మ, కరస్పాండెంట్ వి.వి రమణ, డైరెక్టర్ వి.వి రాజసింహ దితర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు వారి ఉపాధ్యాయులకు గురుపూజ చేయడం జరిగినది. కార్యక్రమంలో ఆనవాయితీగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. డైరెక్టర్ వి.వి రమణ మాట్లాడుతూ సర్వేపల్లి లాంటి గొప్ప గురువు ప్రపంచానికే ఆదర్శం, వారి ఔన్నత్యాన్ని పిల్లలకు తెలియపరిచారు. ప్రధానోపాధ్యాయురాలు వెంకాయమ్మ మాట్లాడుతూ సర్వేపల్లి ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి వరకు కూడా ఆయన ప్రయాణం ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చినటు వంటిది. పిల్లలకు ఉపాధ్యాయులు పట్ల గౌరవ మర్యాదలు ,ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంత గొప్పదో వివరించి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ ఉపాధ్యాయులు హిందీ పండిట్ కె. బ్రహ్మం, మదర్ టీచర్ కె.అమల ఇద్దరి దంపతులను పాఠశాలలో గౌరవ సత్కారం చేయడం జరిగినది. కార్యక్రమంలో విద్యార్థు లందరూ గురుపూజ లో పాల్గొని గురువుల ఆశీర్వాదాలు తీసుకొని సంతోషించారు.

సుబ్బారావుకు అభినందనలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండలంలోని వెలిగండ్ల ఆది ఆంధ్ర మండల ప్రజాపరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ముట్లూరి సుబ్బారావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఒంగోలులో శుక్రవారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో సంతనూతల పాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ,జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ డిఈఓ అత్తోటి కిరణ్ కుమార్, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతల చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న సుబ్బా రావును ఎంఈఓ1 ఎస్ కే డాంగే, షరీఫ్ ఎంఈఓ 2 బరిగే నరసింహారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ ఎస్ కేజీ మస్తాన్, ఉపాధ్యాయులు సుబ్బయ్య, కొండారెడ్డి గఫర్ అభినందనలు తెలిపారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శనీయుడు

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక శ్రీగౌతమీ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ నాని ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి అధ్యాపకులు, విద్యార్థులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రిన్సిపల్ నాని మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి ఉప రాష్ట్రపతి వరకు సర్వేపల్లి చేసిన సేవలు ఎనలేనివని గుర్తించి ఆయన జన్మ దినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవటం జరుగు తుందన్నారు. అటువంటి ఉపాధ్యాయుడిని ప్రతి టీచర్ ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపల్ నాని తెలిపారు. అనంతరం అధ్యాపకులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు పలు రకాల వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి అధ్యాపకులకు, తోటి విద్యార్థులకు రుచి చూపించారు. కార్యక్రమంలో అధ్యాపకులు దేవదానం, వెంకటేశ్వర్‌రెడ్డి, విక్టోరియా తదితరులున్నారు.

ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ ఆధ్వర్యంలో..

విశాలాంధ్ర-ఒంగోలు : లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఈరోజు సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన శుభ సందర్భంగా టీచర్స్ డే సెలబ్రేషన్స్ పట్టణంలోని విందు భోజనం హోటల్ నందు ఘనముగా జరిగినాయి. ఈ కార్యక్రమంలో పట్టణములోని ప్రముఖ విద్యా సంస్థలు అయినటువంటి సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ అయినటువంటి నోబుల్ చరియన్ లిజీని, అపెక్స్ స్కూల్ కరస్పాండెంట్ అయినటువంటి శివకోటి రెడ్డిని ఘనముగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్లబ్ ఫౌండర్ కూరపాటి రమేష్ పూర్వ అధ్యక్షులు పల్లపు సుబ్బయ్య, తమ్మన ఆంజనేయులు, పబ్బిశెట్టి జనార్ధన్ మరియు మిరియాల కృష్ణమూర్తి, గోపి, విజయ్, కిషోర్, అజయ్, సతీష్, బదిరీ, సురేష్, రాంప్రసాద్, కోడూరి కిషోర్, ప్రసాద్, క్లబ్ కార్యదర్శి లక్ష్మణస్వామి కోశాధికారి, పి.నందకుమార్ పాల్గొనినారు. క్లబ్ అధ్యక్షులు పార్థసారథి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము నిర్వహించడం జరిగినది.

విశాలాంధ్ర - బేస్తవారిపేట : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ -1 నరెడ్ల మధుసూదన్ రెడ్డిని, ఉపాధ్యాయురాలు ఆర్ వసంతలక్ష్మిని పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. విద్యార్థినిలు ఉపాధ్యాయులకు చిరు బహుమతులు అందించారు.

ఎస్టీయు ఆధ్వర్యంలో ఘనంగా టీచర్స్ డే

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక ఒంగోలు పట్టణం బస్టాండ్ వద్ద గల ఏఐటీయూసీ భవనంలో సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయుల సమావేశం ఎస్టియు సోషల్ వెల్ఫేర్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి చిన్నయ్య ఆధ్వర్యంలో జరిగింది. ప్రధాన కార్యదర్శి చిన్నయ్య మాట్లాడుతూ ప్రస్తుతం సొసైటీలో టీచర్స్ ప్రమోషన్లు ఆగిపోయి కోర్టులో ఉన్నాయని, వాటిని సొసైటీ సెక్రటరీ చొరవ తీసుకొని పరిష్కరించాలని కోరారు. అలాగే ప్రస్తుతం అమల్లో ఉన్న స్కూల:టైం టేబుల్‌ను ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు మాత్రమే నిర్వహించాలని,స్టడీ అవర్స్‌ను ఉదయం 7:45 నుంచి 8:45 వరకు పెట్టాలని సూచించారు. జనవరి 2022 నుండి ఆగస్టు 2022 వరకు రావలసిన పిఆర్సీశాలరీ డిఫరెన్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ టీచర్లను రెగ్యులర్ చేయాలని కోరారు. పార్ట్ టైం టీచర్లకు వేతనాన్ని పిఆర్సీ 2022 ప్రకారం పెంచాలని, వీలైతే వారిని కాంట్రాక్ట్ లోకి మార్చాలని సూచించారు. ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎర్రయ్య వి.శాంతారాం, కె.అచ్చయ్య, వి.శ్రీరాములు, వంశీకృష్ణ, బ్రహ్మేంద్ర తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్ట్ టైమ్ టీచర్స్ రవి,వెంకట రావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలుని అభినందించిన గొట్టిపాటి

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం, రాజంపల్లి గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సెకండ్ గ్రేడ్. ఉపాధ్యాయురాలుగా ఎంపికైన బోడపాటి అనసూయ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శాలువాతో సత్కరించి, అభినందించారు. లక్ష్మి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని ఆదర్శ ఉపాధ్యాయురాలుగా బోడపాటి అనసూయ నిలిచారన్నారు. టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు పాల్గొన్నారు.

అమెరికా టారిఫ్‌ల పెంపునకు వ్యతిరేకంగా
6న వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : అమెరికా టారిఫ్ పెంపుకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 6న ప్రదర్శనలు, నిరసనలకు వామపక్షాల ఆధ్వర్యంలో పిలుపునిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50శాతానికి పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ప్రకటించడంతో మన ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. ఆక్వా, టెక్స్టైల్స్, గార్మెంట్స్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయాయన్నారు. దేశ సముద్ర ఉత్పత్తుల్లో 40శాతం ఎగుమతులు ఆంధ్రప్రదేశ్ నుండి అవుతున్నాయన్నారు. ఏటా సుమారు 2 వేల కోట్ల డాలర్ల విలువైన ఆక్వా ఉత్పత్తులు ఎగుమతి మన రాష్ట్రం నుండి రొయ్యల ధరలు ఘోరంగా పడిపోవడంతో సముద్ర తీర ప్రాంతాల్లోని రొయ్యలు,

చేపల రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నారు. అలాగే గార్మెంట్స్, టెక్స్టైల్స్ రంగాల్లో అనకాపల్లి, శ్రీసత్యసాయి, గుంటూరు, పల్నాడు వంటి జిల్లాల్లోని ఫ్యాక్టరీలు, స్పిన్నింగ్ మిల్లుల్లో పని చేస్తున్న వేలాది మంది కార్మికుల ఉపాధికి ఎసరు వస్తోందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి గురునాథం, ఆవుల యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

గొట్లగట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్లగట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఒంగోల్ డిఎంఅండ్ హెచ్ఓటి వెంకటేశ్వర్లు శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి అక్కడ ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలను గురించి అడిగి తెలుసు కున్నారు వైద్యశాలలోని అలి రికార్డులను పరిశీలించారు అన్ని విభాగాలను పరిశీలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారి ఎస్పీ బాలయ్యకు సూచించారు. వైద్య అధికారి పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పెదారికట్ల సిద్దవరం గ్రామాల్లోని

హెల్త్ క్లినిక్కులను సందర్శించి అక్కడ ఆరోగ్య కార్యకర్తలకు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి జి కృష్ణ, హెచ్ఈఓ పిసి నారాయణరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ జె వెంకటేశ్వర్లు, ఆరోగ్య కార్యకర్తలు గౌస్య, లక్ష్మి ఎం ఎల్ హెచ్పి పీలు సంయుక్త, గౌతమ్‌లు పాల్గొన్నారు.

మందలపు మాల్యాద్రి మృతి నివాళులర్పించిన బొల్లా

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని మోట్రోవుల పాడు గ్రామానికి చెందిన మందలపు మాల్యాద్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎంటీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి శుక్రవారం మందలపు మాల్యాద్రి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శి ంచి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దోలా శేషాద్రి, పామూరు కస్టర్ కో కన్వీనర్ గొళ్ళ వీరబాబు, వేమూరి నవీన బొల్లా చిన్న మాల్యాద్రి తదితరులు నివాళులు అర్పించినారు.

పొగాకు నిల్వల కొనుగోలు వేగవంతం చేయండి

- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నను కలిసిన ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - యద్దనపూడి : బర్లీ పొగాకు నిల్వల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు అండగా నిలవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును కోరారు. శుక్రవారం అచ్చెన్నను ఎమ్మెల్యే ఏలూరి కలిశారు. ఈ సందర్భంగా పొగాకు కొనుగోలు,నిధులు జమ,యూరియా నిల్వలు తదితర అంశాలపై మంత్రితో ఎమ్మెల్యే ఏలూరి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లబర్లీ పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంతో రైతు కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తుందన్నారు.రైతు సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న కృషి అమోఘం అన్నారు.రైతులకు నల్ల బర్లీ పొగాకు కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని,వేగవంతం చేసి ప్రతి రైతు పంటను కొనుగోలు చేసేలా చర్యలు తీసు కోవాలని కోరారు. కొనుగోలు చేసిన పొగాకును నిల్వ చేసేందుకు గోదాములను వేగంగా గుర్తించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.ఇప్పటి వరకు సుమారు రూ.110 కోట్ల విలువైన బర్లీ పొగాకు కొనుగోలు చేయడం జరిగిందని ప్రభుత్వం రూ.54 కోట్లు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు .నియోజకవర్గంలో రైతుల అవస రాలకు అనుగుణంగా యూరియా అందిస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.పిఎసిఎస్‌ల ద్వారా యూరియాను పంపిణీ చేస్తున్నామని వెల్లడించా రు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా బర్లి సాగును నిషేధిస్తున్నామని దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు అవగాహన కల్పి స్తున్నామని తెలిపారు.ప్రధానంగా మొక్కజొన్న, శనగ,కంది,మినుము,పెసర సాగు చేసేలా సబ్సిడీపై విత్తనాలు అందించేలా చొరవ చూపాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు.ఈ సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తములో అశోక్ రెడ్డి నల్లబర్లీతో పాటు తెల్ల బర్లి పొగాకును సైతం కొనుగోలు చేయాలని మంత్రిని కోరారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - పర్చూరు : జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి,మండల న్యాయ అధికార సేవా సంస్థ చైర్మన్ ప్రశాంతి ప్రకటనలు తెలిపారు. ఈనెల 13వ తేదీ శనివారం జరిగే లోక్ అదాలత్ ద్వారా క్రిమినల్ కేసులు,రాజీ పడదగిన సివిల్ కేసులు, వివాహ సంబంధా కేసులను పరిష్కరించుకొనవచ్చునని న్యాయమూర్తి తెలిపారు. అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఏఈని కలిసిన వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె ఏపీ ఎస్పీడీసీఎల్ టౌన్ ఏఈగా మోర్ల కోటేశ్వరరావు శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రేపల్లె ఎలక్ట్రిసిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాసరి శ్యామ్ సుధాకర్‌రావు,విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పరిశ వెంకటేశ్వరావు,రేపల్లె నియోజకవర్గం గౌడ సంఘం కన్వీనర్,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ గౌరవాధ్యక్షులు ప్రముఖ సామాజికవేత్త రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ చెన్ను నాగమల్లేశ్వరావు,శారద ఐటిఐ కరస్పాండెంట్ బదుగు వెంకటనారాయణ,విద్యుత్ సిబ్బంది కోటేశ్వరావుకి అభినందనలు తెలియజేయడం జరిగింది.కోటేశ్వరరావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఏఈ కోటేశ్వరావును ఆశీర్వదించారు.

నాగినేనికి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - జె.పంగులూరు : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మిషన్ డైరెక్టర్‌గా నియమితులైన నాగినేని రామకృష్ణని జె.పంగులూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శు క్రవారం తన నివాసంలో కలసి అభినందనలు తెలిపారు. అభి నందనలు తెలిపిన వారిలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం శేఖర్,రేణింగివరం, ఓబుల్ రెడ్డి,ఇతర నాయకులు ఉన్నారు.నాగినేని రామకృష్ణను దుశాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించా రు.ఈ సందర్భంగా నాయకులు మొదటి నుంచి వ్యవసాయ కుటుంబ నేపథ్యం కలిగిన రామకృష్ణకు వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ పదవి ఇవ్వటం సముచితమని అన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-సిఎస్‌పురం : గ్రామాల్లో కూటమి ప్రభుత్వం మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రత్యేక కృషి చేస్తున్నదని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. మండలంలోని చింతపూడి పంచాయతీలో జిల్లా పరిషత్ ని ధుల నుండి మంజూరైన 60 లక్షల రూ పాయలతో పంచాయతీలో ఏర్పాటు చేసిన డ్రైనేజ్ కాలువలను ఆయన శుక్రవారం ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ వర్షపు నీరు వృధాగా పోకుండా భూమిలోనికి ఇంకే విధంగా కమ్యూనిటీ సోక్ పిట్ ఏర్పాటు చేయడం ద్వారా నీరు భూమిలోకి ఇంకిపోయి భూగర్భ జలాలు పెరిగేందుకు అవకాశం ఉంటుందని తెలి పారు. చింతపూడిలో డ్రైనేజీ సౌకర్యం నిర్మించాలని గుంటిమడుగు శ్రీనివాస్ వర్మ తన దృష్టికి తీసుకువచ్చారని మంజూరైన నిధులను వృధా కాకుండా తానే స్వయంగా గ్రామాభివృద్ధికి పాటుపడి డ్రైనేజీ సౌకర్యం కల్పించడం పట్ల ఎమ్మెల్యే ఆయనను అభి నందించారు. అనంతరం చింతపూడిలో టిడిపి జెండాను ఆవిష్కరించారు. జివిఆర్ ట్రస్ట్ చారిటబుల్ అధినేత గుంటి మడుగు శ్రీనివాస్ వర్మ మండల టీడీపీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు గొర్రెల సహకార సంఘం జిల్లా అధ్యక్షులు తోడేటి గోపి టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చినమాల కొండయ్య బొబ్బూరి రమేష్ సింగి ల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి పార్టీ ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీని వాసులు చింతపూడి గ్రామ టిడిపి అధ్యక్షులు పసుపులేటి గురు కృష్ణ ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ మోహన్, శ్రీనివాసరాజులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మీలాద్-ఉన్-నబి

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని ముస్లింలు మీలాద్ ఉన్ నబి పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.ఇస్లాం మత స్థాపకుడు ప్రవక్త మహమ్మద్ పుట్టినరోజు సందర్భంగా పురస్కరించుకొని మీలాద్ ఉన్ నబి పర్వదినాన్ని జరుపుకుంటారని మండల కేంద్రమైన పర్చూరులోని మస్జిద్ ఏ అహర్ పెద్ద మసీదు ఇమామ్ షాహిద్ శుక్రవారం తెలిపారు.మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఖురాన్ పఠనం గావించారు. ఈ సందర్భంగా ఇమామ్ మాట్లాడుతూ ఇస్లామిక్ చాంద్రమాన క్యాలెండర్ ప్రకారము మూడో నెల అయిన రవి పుల్ అవ్వల్లో ఈ పండుగ వస్తుందని తెలిపారు.నీలాదూర్ నబి అంటే ప్రవక్త యొక్క జననము అని అర్థమని తెలిపారు.ఈ సందర్భంగా పర్చూరు ముస్లిం సంఘం ఆధ్వర్యంలో స్వామివారి జెండాలతో మసీదు నుండి చీరాల రోడ్లో ర్యాలీ నిర్వ హించారు. మసీదు పెద్దలు అహ్మద్ బాషా,నబిసా,కాలేషా, మస్తాన్,మసీదు అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కుంకలమర్రులో సమిత్వ సర్వే

విశాలాంధ్ర - కారంచేడు : కారంచేడు మండలం కుంకలమర్రులో శుక్రవారం సమిత్వ సర్వే నిర్వహించా రు.పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సర్వేలో పలు ఇళ్లు, ఖాళీ స్థలాలను పరిశీలించారు.ఖాళీ స్థలాలు,ఇళ్లకు యాజమాన్య హక్కు పత్రాలు అందించేందుకే ప్రభుత్వం సమిత్వ సర్వే చేపట్టిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాగార్జునరెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - చీరాల : చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య,టీడీపీ అధికార ప్రతినిధి మహేంద్రనాథ్‌పై అసభ్య పదజాలంతో అనుచిత వాఖ్యలు చేసిన నాయుడు నాగార్జునరెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ సుబ్బారావుకు పిర్యాదు అందజేశారు.ఈ సందర్భంగా జిలాని మాట్లాడుతూ చీరాలను అభివృద్ధి దిశగా నడిపిస్తున్న ప్రజాప్రతినిధులపై అనుచితంగా వాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని,ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం శ్రమిస్తున్న ఎమ్మెల్యేపై అసభ్య పదజాలం వాడటం సమాజానికి తగని చర్య అని,ఇటువంటి వాఖ్యలు ప్రజాస్వామ్య విలువలను అవమా నపరుస్తాయి అని అన్నారు. అలాగే,సామాజిక సమైక్యతను భంగపరచే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోవడం లేదని ఆయన స్పష్టం చేశారు.ప్రజలకు మంచి చేయడానికి కృషి చేస్తున్న నాయకులపై వ్యక్తిగత దూషణలకు పాల్పడటం, రాజకీ యాల్లో ఆరోగ్యకరమైన వాతావరణానికి విఘాతం కలిగిస్తుందని జిలాని అన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అబ్దుల్ ఖాదర్,ఇబ్రహీం, చిరంజీవి, యోహాను,బాజీ తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.

ఏల్చూరులో గణనాథులకు శోభాయాత్ర

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఏల్చూరులో గణనాథులు నవరాత్రి ఉత్సవాలు ముగించుకొని శుక్రవారం నిమజ్జనానికి తరలించారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మేస్త్రీ బాలకోటయ్య వీధి,పాటిమీద బజార్,హైస్కూల్ రోడ్డు, బీసీ కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు శోభాయాత్ర చేపట్టారు.ప్రత్యేక వాహనాల్లో విగ్రహాలను ఉంచి,డీజే, బాణసంచా కాల్చుతూ,యువత కేరింతలు కొడుతూ సందడి చేశారు.సంతమాగులూరు సర్కిల్ సీఐ వెంకట్రావు పర్యవేక్షణలో పీఎస్ ఎస్సై పట్టాభిరామయ్య ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు.

మానవత్వాన్ని చాటిన 'చాట్రిసి'

విశాలాంధ్ర - వేటపాలెం : వేటపాలెం మండలం కొత్తపేటలో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఒక కుటుంబాన్ని స్వయంగా కలిసి వారి సమస్యలు తెలుసుకున్న చాట్రాసి రాజేష్ మానవత్వాన్ని చాటుకున్నారు.ఆ కుటుంబం ఎదుర్కొంటున్న ఇబ్బందులను అర్థం చేసుకున్న రాజేష్ వారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు.ఒక నెల రోజులపాటు ఆ కుటుంబం చెల్లించాల్సిన ఇల్లు అద్దె భారం ఆయన స్వయంగా భరించడంతో పాటు,రోజువారీ జీవితంలో అవసరమయ్యే కిరాణా సరుకులు అందజేశారు. ఈ సహాయం అందుకున్న కుటుంబం కన్నీటి కళ్లతో రాజేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఆపద సమయంలో అండగా నిలిచిన ఆయనను స్థానికులు అభినందిస్తూ, ఇలాంటి సేవ కార్యక్రమాల వల్లే ప్రజలు మరింత ధైర్యం పొందుతారు అని ప్రశంసించారు. సహాయంతో మరింత బలంగా ప్రజల హృదయాలలో ముద్రపడుతోందని స్థానికులు పేర్కొన్నారు.

ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పర్చూరు : మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన మహోత్సవ వేడుకలు స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో జరిగింది. ఉత్తమ ఉపాధ్యాయులుగా కేడివి ప్రసాద్, గనిపిశెట్టి గోవిందరావు, నాయుడమ్మ,జె.శ్రీధర్ బాబు,ఏ.అనంతమ్మ,జంగా రత్న మంజరిలకు మండల అభివృద్ధి అధికారి,మండల విద్యాశాఖ అధికారులు బాల కోటేశ్వరరావు, వెంకట్రామయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. సన్మాన గ్రహీతలకు ప్రశంసా పత్రం,జ్ఞాపికను అందించి పూలాంకృతులను చేసి దృశ్యాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మక్కెనవారిపాలెంలో....

విశాలాంధ్ర - సంతమాగులూరు : భావిభారత పౌరులను తీర్చిదిద్దుతూ,సమసమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకమైందని విశ్రాంత ఉపాధ్యాయూడు చెన్నుపల్లి బసవయ్య తెలిపారు.శుక్రవారం గురుపూజోత్సవం సందర్భంగా మక్కెనవారిపాలెం ఎంపీపీఎస్ (హెచ్ఈ)లో హెచ్ఎం చింతలపాటి సంపూర్ణ సునీల్ కుమార్ అధ్యక్షతన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా భారత తొలి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం బాలబాలికలకు బసవయ్య చేతులు మీదుగా రాత పుస్తకాలు,అట్టలు, పెన్నులు వంటి విద్యా ఉపకరణాలు అందజేశారు.ఈకార్యక్రమంలో టీచర్లు వరలక్ష్మి,బాలాజీ,సైదా పాల్గొన్నారు.

- ఏల్చూరు కేజీబీవీలో : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏల్చూరు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఎస్ఓ శ్రీలక్ష్మి అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు.తొలుత భారత విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన దార్శనికుడు,భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రప టానికి పూలమాలలు వేసి అంజలి ఘటించా రు.అనంతరం ఇటీవల డీఎస్సీ 2025లో ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికైన జి.అనూరాధను పాఠశాల ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థుల బృందం ఆధ్వర్యంలో శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో సన్మానించారు.

ఎంపీపీఎస్ పాఠశాలలో....

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని నిజాంపట్నం పంచాయతీ ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీ ఎంపీపీఎస్ విద్యా కమిటీ చైర్మన్ రజనీ అన్నారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం నిజాంపట్నం పంచాయతీ ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీలోని ఎంపీపీఎస్ పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ బాపయ్య, ఉపాధ్యాయురాలు అరిఫున్నీసా లను స్థానిక గ్రామస్తులు,విద్యార్థులు కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ బాపయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని కొనియాడారు.దానం చేసే కొద్ది పెరిగేది విద్య అని చెప్పారు.ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చక్కని విద్యా బుద్ధులు నేర్పడం తనకు దేవుడిచ్చిన వరంగా భావిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాంబయ్య,కోటేశ్వరరావు, రాజారత్నం తోపాటు ఆయన సతీమణి,పాల్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మోడ్రన్ రిచ్ పాఠశాలలో....

విశాలాంధ్ర - వేమూరు : సమాజంలో గురువుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని,చాలా పవిత్రమైంది అని మోడ్రన్ రిచ్ పాఠశాల కరస్పాండెంట్ పాలపర్తి ఐజక్ అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో గురుపూజోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడుతూ మోడ్రన్ రిచ్ పాఠశాలలో విలువలతో కూడిన విద్య అందించడం జరుగుతుందన్నారు.నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యార్థులకు విద్యతో పాటు ఆటపాటలు నేర్పించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు,విశ్రాంత తెలుగు పండిట్ కృష్ణ కిషోర్,పాఠశాల ప్రిన్సిపల్ జయ,ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో....

విశాలాంధ్ర - చీరాల : చీరాల ఎన్.ఆర్.ఊ పి.ఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతరత్న,భారతీయ తత్వవేత్త,విద్యావేత్త, రాజనీతిజ్ఞుడు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా 63వ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్కూల్ గ్రౌండ్‌లో రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మునిసిపల్ చైర్మన్ మాట్లాడుతూ డాక్టర్ రాధాకృష్ణన్ మైసూరు విశ్వవిద్యాలయంలో తత్వశాస్త్ర ప్రొఫెసర్‌గా,అనంతరం ఆంధ్రా,కలకత్తా,బెనారస్ విశ్వవిద్యాలయాల వైస్‌చాన్సలర్‌గా సేవలందించిన మహనీయుడు అని కొనియాడారు.ఆయన 24 సార్లు నోబెల్ బహుమతికి నామినేట్ కావడం గర్వకారణమని తెలిపారు. ఉపాధ్యాయులు అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞానాన్ని నింపే శక్తి అని,దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే మహనీయులు ఉపాధ్యాయులేనన్నారు. తదనంతరం పోలుదాసు రామకృష్ణ ఆధ్వర్యంలో 12 మంది ఉపాధ్యాయులను సన్మానించి బహుమతులు అందజేశారు.సన్మానించిన వారిలో బి. సాల్మన్,చుక్కా శ్రీనివాసరావు,తిరుమలశెట్టి నాగేశ్వరరావు,తిరుమలశెట్టి లక్ష్మీ ప్రతాప్,బాల వెంకటేశ్వరరావు,డాక్టర్ పి.శివాంజనేయ ప్రసాద్,ఎ. నాగ వీరభద్రాచారి,మువ్వల సాంబశివరావు,నక్కల వెంకట సుబ్బారావు,పులిమి శ్రీకృష్ణ ప్రసాద్,అమరా వీరాంజనేయులు,ఎ.సదాశివన్నారాయణ. ఉన్నారు.కార్యక్రమంలో చారగుళ్ళ గురుప్రసాద్,నారాయణమూర్తి,వలివేటి మురళీకృష్ణ,డి.వి సురేష్,గుద్దంటి రమేష్ తదితర వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మీలాద్-ఉన్-నబి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు పంచాయతీ నదిముల్లపాలెం గ్రామంలో శుక్రవారం ముస్లింలు మీలాద్ ఉన్ నబీ పండుగ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా నదిముల్లపాలెం గ్రామం నుంచి చందోలు హై స్కూల్ వరకు ముస్లిం మత పెద్దలు ర్యాలీ నిర్వహించారు. ఖాజా,అఖిల్, అదం,రామీజ్ పాల్గొన్నారు.

కొల్లూరులో....

విశాలాంధ్ర-కొల్లూరు : మిలాద్-ఉన్-నబి పర్వదినోత్సవ వేడుకలు కొల్లూరు మండల పరిధిలో అత్యంత ఘనంగా జరిగాయి. శుక్రవారం కొల్లూరు జెండా చెట్టు వద్ద పండుగ వేడుకల్లో భాగంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

పెరుగుతున్న విద్యుత్ మోటార్ల దొంగతనాలు..

విశాలాంధ్ర - చీరాల : పొలాల్లో సాగు నీరు పెట్టేందుకు బిగించిన విద్యుత్ మోటార్లు వరుసగా దొంగతనాలకు గురవుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తోటవారిపాలెం పంచాయతీ పరిధిలోని ఆది ఆంధ్ర సొసైటీ భూముల్లో ఇటీవల కొన్ని రోజులుగా రాత్రికి రాత్రే మోటార్లు మాయం అవుతున్నాయి.దీంతో పంటల సాగు కష్టాల్లో పడటమే కాకుండా రైతులు ఆర్థిక భారాన్ని మోయలేక ఆవేదన చెందుతున్నారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ మా జీవనాధారం వ్యవసాయమేనని,అప్పులు చేసి మోటార్లు కొనుగోలు చేస్తే కొద్ది రోజులకే దొంగలు మాయం చేస్తున్నారని,ఒక్కో మోటారు ధర సుమారు రూ.30 వేలు ఉంటుందన్నారు. ఒకసారి పోయినా భరించడం కష్టమేనని కానీ చాలా మందికి రెండుసార్లు కూడా మోటార్లు పోయాయన్నారు.

గుమ్మడి సంజీవరావు,గుమ్మడి ఏసు రాజు,బుద్దపు రాజు వంటి పలువురు రైతులు ఇప్పటికే మోటార్లను ఒకటి కాదు రెండు సార్లు కోల్పోయినట్లు వివరించారు.రాత్రిపూట పొలాల్లో పహారా కాస్తున్నా కూడా దొంగతనాలు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని అల్లినగరం విద్యుత్ సబ్ స్టేషన్ లో కాంట్రాక్ట్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న గుద్దేటి సుబ్బారెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. మండలంలోని అందరు విద్యుత్ సిబ్బంది విరాళాలు సేకరించి రూ.52,000 నగదును సంబంధిత సుబ్బారెడ్డి భార్య సరస్వతికి తన ఇంటి వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు, లైన్మెన్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

హెచ్ఐవి బాధితులకు పోషకాహార పంపిణీ

విశాలాంధ్ర - చీరాల : చీరాల మహిళా మండలి టిఐ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్‌తో నివసిస్తున్న వారికి న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి జాగర్లమూడి లక్ష్మి పద్మావతి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి పోషకాహారం అనేది ఆరోగ్యకరమైన జీవనశైలికి పునాది అని,అది శరీరంలోని రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుందన్నారు. హెచ్ఐవి బాధితులు ప్రతిరోజూ సమతుల ఆహారం తీసుకోవడంతో వ్యాధిని అదుపులో ఉంచడమే కాకుండా, శారీరకంగా చురుకుగా ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్. శ్రీనివాసరెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ కె.వెంకటరావు పాల్గొని,పోషకాహారం పంపిణీలో భాగమయ్యారు. ఓఆర్‌డబ్ల్యులు జ్యోతి,దానమ్మ, సంధ్య రాణి, దివ్యబాను,శిరీష రాణి,శ్రీగీత,ఏఓ లలిత,ఏఎన్ఎం సీయోను కుమారి సేవ లందించారు.అలాగే సి.బి. ఓలు నాగేంద్రమ్మ,జయమ్మ,చిన్ని,పార్వతి,సుధారాణి, చాందిని,పిఈలు పాల్గొన్నారు.

స్మశాన స్థల ఆక్రమణను అడ్డుకున్న దళితులు

విశాలాంధ్ర - గిద్దలూరు : దశాబ్దాలుగా స్మశాన వాటిక ఉపయోగిస్తున్న స్థలాన్ని కొందరు అక్రమంగా అక్రమణ చేసి పంట సాగు చేసేందుకు చర్యలు చేపట్టడం గమనించిన దళితులు అడ్డుకున్న సంఘటన పాలకొల్లు జరిగింది. శుక్రవారం జిల్లా మానిటరింగ్ సభ్యులు అనోజీ రావు కథనం మేరకు దశాబ్దల క్రితం నుండి స్మశాన వాటికను ఓబుల్ రెడ్డి పల్లె సమీపంలోని భూమిని ఉపయోగించుకుంటున్నారు. కంపచెట్లు పెరగడంతో పక్క పొలం వ్యక్తి కంప చెట్లను తొలగించి వరి సాగు చేసేందుకు చర్యలు చేపట్టారు. గమనించిన పాలకుడు ప్రజలు అధికారులకు సమాచారం

ఇవ్వడంతో జిల్లా ఎస్సీ ఎస్టీ మానటరింగ్ సభ్యులు కత్తి ఆనోజీ రావు దళిత నాయకులు అడ్డుకున్నారు. రెవెన్యూ అధికారులు పంట సాగు చేస్తున్న వారిని ఆ స్థలం నుంచి ఖాళీ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరీ కమిటీ సభ్యులు కత్తి అన్నోజీరావు మాట్లాడుతూ ప్రభుత్వం వారు పాలకవీడు దళితులకు స్మశానం కొరకు ఎంతభూమిని కేటాయించారనేది నిర్ధారణ చేసి, స్థలం చుట్టు కంచె ఏర్పాటు చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని మండల అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి శాశ్విత పరిష్కారం కొరకు చర్యలు తీసుకుంటామని తహసీల్దారు ఎంపీడీఓ అధికారుల కు విన్నవిస్తానని అనోజీరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకవీడు దళితులు,మండల దళిత నాయకులు ఆయనవెంట ఉన్నారు.

కాశిరాజు మృతికి సంతాపం

విశాలాంధ్ర - సంతమాగులూరు : కళాకారుడు,విశ్రాంతి ఉద్యోగి యాదాల కాశిరాజు (79) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు.ఇటీవల ఆయన మోకాళ్ళ శస్త్రచికిత్స కోసం హైదరాబాద్ వెళ్లారని కుటుంబ సభ్యులు తెలిపారు.ఆయన మృతిపట్ల సంతమాగులూరుకు చెందిన శిష్యులు బలుపునూరి కృష్ణారెడ్డి, అభిమానులు విచారం వ్యక్తం చేశారు.కాశిరాజుతో తమకున్న సాన్నిహిత్యం,వర్ధమాన కళాకారులకు ఆయన సూచనలు,సలహాలు ఎంతో విలువైనవని గుర్తు చేసుకున్నారు. ఈసందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

బై బై గణేషా .. ఉత్సాహంగా నిమజ్జనాలు

విశాలాంధ్ర -తాళ్లూరు: మండలంలోని తాళ్లూరు, కొత్త పాలెం లలో కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి విగ్రహాలతో పాటు పలు గ్రామాలలో స్వామి వారిని నిమర్జనానికి ఘనంగా తరలించారు. మేళ తాళాలతో డీజే బాక్సులు ఏర్పాటు చేసి గ్రామోత్సవాలు నిర్వహించి కుంకుమ చల్లుకుంటూ జై బోలో గణేష్ మహారాజ్‌కు అంటూ ఘన వీడ్కోలు పలికారు.

పిచ్చయ్య విధానాలు ఆదర్శం

విశాలాంధ్ర - గిద్దలూరు : ఉత్తమ ఉపాధ్యాయుడు పిచ్చయ్య విధానాలు ఆదర్శప్రాయమని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు స్వరూప రెడ్డి అన్నారు. గిద్దలూరు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విశ్వ భారతి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో స్వరూప రెడ్డి మాట్లాడుతూ అల్లినగరం జిల్లా పరిషత్ లో హిందూ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న మరి పిచ్చయ్య తన వార్షిక ఆదాయంలో 20శాతం ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టి విద్య అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. అవార్డు గ్రహీత మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ దశాబ్ద కాలంగా తన జీతం నుండి విద్య, విద్యార్థుల కోసం ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. తనకు జరిగిన సన్మానం మరింత బాధ్యత ప్రోత్సాహన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర మాజీ నాయకుడు రవీంద్రారెడ్డి, గంజి వీరయ్య, స్వరూపారెడ్డి, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ నేత నారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ ఆదిలక్ష్మి విశ్వ భారతి, సాయి చైతన్య విద్యాసంస్థల అధినేత గోపవరపు రంగస్వామి రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు రచయిత బి జయరావు, ఓబులేసు, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-సిఎస్ పురం : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సి ఎస్ పురం మండల ఉపాధ్యాయులు జి. వెంకటేశ్వర్లు, వై.వి. సుబ్బారావు, జె. భారతి గార్లకు ఏపీ టీచర్స్ ఫెడరేషన్ (ఏ పి టి ఎఫ్) నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలులో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఏ పి టి ఎఫ్ నాయకులు డి. సుబ్బరాయుడు, దండే శ్రీనివాసులు, జి. రవీంద్ర, ఆర్. సుబ్బయ్య, జె. సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని ఒక మహత్తరమైన సేవగా భావించి, విద్యార్థుల భవిష్యత్ కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయులు ఈ గౌరవానికి నిజమైన హక్కుదారులని అభినందించారు. భవిష్యత్తులో మరింత ఘనతలు అందుకోవాలని ఆకాంక్షించారు.

భక్తి శ్రద్ధలతో మిలాద్-ఉన్-నబీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మహమ్మద్ ప్రవక్త బోధనలే ముస్లిం సమాజానికి ఆదర్శంగా ఉండాలని దీనివల్ల సుఖ, సంతోషాలు కలిగినటువంటి సమాజంగా వర్థిల్లు తుందని ముస్లిం మత పెద్దలు అభివర్ణించారు. మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం ముస్లిం సోదరులు ఇస్లాం మత ప్రవక్త మహమ్మద్ రసూల్ జన్మదినం సందర్భంగా మీలాదుల్ నబీ పండుగను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన ముండ్లమూరు, పసుపుగల్లు, ఉల్లగల్లు, పులిపాడు, వేముల, శంకరాపురం ,అగ్రహారం ,ఈదర తదితర గ్రామాలలోని ముస్లిం సోదరులు మసీదుల యందు ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించి ఒకరికొకరు మీలాదుల్ నబీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ముస్లిం సోదరులకు మీలాదుల్ నబీ శుభాకాంక్షలు తెలిపారు.

పిల్లలకు స్వీట్స్, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు : మిలాద్-ఉన్-నబీ హజ్రత్ మొహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భముగా దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో ఒంగోలు హౌసింగ్ బోర్డులోని బొమ్మరిల్లు అనాధ పిల్లల ఆశ్రమంలో స్వీట్స్, పండ్లు పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ మాట్లాడుతూ హజ్రత్ మొహమ్మద్ ప్రవక్త ఆయన బోధించిన నిజాయితీ, కరుణ, సమానత్వం విలువలను మనమందరం ఆచరిస్తూ, ఆయన చూపిన మార్గం యావత్ ప్రపంచానికి ఆదర్శనీయమని తెలిపారు. మానవతా సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ హజరత్ మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం సందర్భంగా బొమ్మరిల్లు ఆయన బోధనలు అందరు సమానత్వం అని ఉన్నవారు లేనివారికి సాయం అందించాలని తెలిపే వారని అన్నారు.

ఈ సేవ కార్యక్రమంలో బొమ్మరిల్లు నిర్వాహకులు షేక్ ఖాసీం, నత్తల శ్రీనివాసరావు మోటుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బ్యాటరీ కారు దగ్ధం

సకాలంలో స్పందించిన ఫైర్ సిబ్బంది

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని 16 నెంబర్ జాతీయ రహదారిపై టోల్గేట్ సమీపంలో బ్యాటరీ కారు దగ్ధమైన సంఘటన శుక్రవారం జరిగింది. కారు దగ్ధం కారణాలు తెలియాల్సి ఉంది. సకాలంలో ఫైర్ సిబ్బంది స్పందించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. వేరే వాహనాలకు మంటలు అంటుకోకుండా సకాలంలో మంటలు ఆర్పడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. ఫైర్ సిబ్బంది సకాలంలో రావటంతో మిగితా కార్లకు

మంటలు అంటుకోకుండా చేయగలిగామని ఫైర్ సిబ్బంది తెలిపారు. స్థానిక ఎస్సై నాగమల్లేశ్వరరావు టోల్గేట్ వద్ద బైకులు చెక్ హెల్మెట్ వాహనాల గురించి చెబుతున్న సమయంలో జరగటంతో సకాలంలో ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర-పిసిపల్లి : మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులర్పించారు.ఆయా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు సంజీవి శ్రీనివాసులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయేతర ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర -తాళ్లూరు: సమాజంలో ఉపాధ్యాయులుగా, సమాజం పట్ల సేవా భావం కలిగి నేటికి కృషి చేస్తున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రిటైర్డు హెచ్ఎం ఎస్ అంజి రెడ్డిని గురుపూజోత్సవం సందర్భంగా మానవతా స్వచ్ఛంద సంస్థ శుక్రవారం ఘనంగా సన్మానించారు. దర్శిలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అంజిరెడ్డి మాస్టర్‌ను ఘనంగా సన్మానించి వారి సేవలను వక్తలు కొనియాడారు. మండల విద్యాశాఖాధికారి కె రఘు రామయ్య, జిల్లా మానవతా సంస్థ ప్రధాన కార్యదర్శి కపురం శ్రీనివాస రెడ్డి, మానవతా సంస్థ అధ్యక్షులు బసవయ్య, చైర్మన్ దేవతా వర ప్రసాద్ , జీహెచ్ హెడ్ మాస్టర్ షేక్ మస్తాన్ , తిరపతి రెడ్డి, వెంకట రెడ్డి , జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

వెంకట్రావును కలిసిన ముస్లిం నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా నామినేట్ అయిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, శివపురం గ్రామ మాజీ సర్పంచ్ రాచగొర్ల వెంకట్రావును ఒంగోలు నగర తెలుగుదేశం పార్టీ ముస్లిం నాయకులు శుక్రవారం భాగ్యనగర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు వెంకట్రావును దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పఠాన్ హనీఫ్ ఖాన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నిబద్ధతగా, నిజాయితీగా పార్టీ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషిచేసిన వెంకట్రావు కు చేశారని అన్నారు.ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వెంకట్రావు పేరును ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు సిఫార్సు చేయటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడే కార్యకర్తలకు దామచర్ల జనార్దన్‌రావు నాయకత్వంలో గుర్తింపు, గౌరవం ఉంటుందన్న సంగతి వెంకట్రావు ను ఏఎంసీ చైర్మన్ గా నామినేట్ చేయటంతో మరోసారి రుజువైందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సిలార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ మస్తాన్ (బాబా), షేక్ ఖాసిం, షేక్ ఖాజా మస్తాన్, షేక్ గఫూర్, షేక్ కాలేషా, షేక్ కరీముల్లా, సయ్యద్ కరీముల్లా, అబ్దుల్లా, షేక్ అఫ్జల్, షేక్ సుభాని, షేక్ ఆలీ, షేక్ ఉమర్, తదితరులు పాల్గొన్నారు.

సూరవరపుపల్లికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

విశాలాంధ్ర - యద్దనపూడి : యద్దనపూడి మండలం సూరవరపుపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎంవిఆర్ఎల్పి శారదకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు.ఆమెకు, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డు ప్రదానం చేశారు. విద్యా రంగంలో ఆమె చేసిన సేవలు,విద్యార్థులపై చూపిన శ్రద్ధ, నైపుణ్య పూరిత బోధన వల్ల ఆమెకు ఈ గుర్తింపు లభించింది. అవార్డు అందజేసిన ఎంపీ టి.కృష్ణ ప్రసాద్‌కు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ,జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి,డీఈవో పురుషోత్తం,ఎంఈఓ పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు, సిహెచ్ గోపికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ఆరోగ్యం కోసం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : నేటి సమాజంలో మనం తినే ప్రతి పదార్థం రసాయనిక పురుగు మందులతో పండించినవే అని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు డైరెక్టర్ హుస్సేన్ అన్నారు.శుక్రవారం ఆయన నడింపల్లి గ్రామంలో డాక్టర్ రజనీకాంత్ స్థాపించిన ప్రకృతి వ్యవసాయ కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనిక పురుగుమందులు,ఎరువులు,కలుపు మందులు వాడకుండా వండుతున్న దుంప జాతి,తీగజాతి,ఆకుకూరలు,కాయగూరలు,పువ్వుల పంటలను పరిశీలించారు.ఈ విధంగా పండుతున్న పంటలు పేదవారికి వ్యవసాయ కూలీలకు బాగా ఉపయోగపడతాయన్నారు.తక్కువ స్థలంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందవచ్చు కనుక అందరూ ఈ పద్ధతిని అవలంబించి పౌష్టికాహారం తిని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ఎల్1 రాహుల్‌రావు,ఎల్టు సురేష్ పాల్గొన్నారు.

పేదలకు అండగా జేసీఎన్ఎం సర్వీస్ సొసైటీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఆపదలో ఉన్నా పేదవారికి అండగా జేసీఎన్ఎం సర్వీస్ సొసైటీ ఉంటుందని సొసైటీ అధ్యక్షులు కన్నెగంటి జాన్ వెస్లీ అన్నారు.టీచర్స్ డే సందర్భంగా పట్టణంలోని డంపింగ్ యార్డ్,రాజీవ్ గృహ కల్పన,పలు ప్రాంతాలలో గిరిజన కుటుంబాల వారికీ భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు.ప్రభుత్వ ఏరియా వైద్యశాల యాజలి,బిడారు దిబ్బ రోడ్ల పక్కన ఉన్న వారికీ జేసీఎన్ఎం సర్వీస్ సొసైటీ యూత్ సభ్యుల సహకారంతో శుక్రవారం పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు.గత కొన్ని సంవత్సరముల నుంచి ఈ కార్యక్రమాలు ముందుకు సాగిస్తున్నామని చెప్పారు.ఇదే విధంగా ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కట్ట విజయ్ రాజు, గోకతోటి జైపాల్,దాసరి యేసు బాబు,కే.సుజాత తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రక్షణ కల్పించాలి

ఏపీ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య

విశాలాంధ్ర - రేపల్లె : దేవదాయ శాఖ భూములను సాగు చేస్తున్న కౌలు రైతులకు రక్షణ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని ఊలిపాలెం గ్రామానికి చెందిన కౌలురైతు పెనుమూడి హరీష్ సాగు చేసుకుంటున్న దేవదాయ శాఖ కౌలు భూమిని గ్రామానికి చెందిన పెత్తందారులు అన్యాక్రాంతం చెయ్యటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.కౌలు రైతు హరీష్ పొన్నూరు సహస్ర లింగేశ్వర స్వామి వారి దేవస్థానానికి చెందిన మాగాణి భూమి (సర్వే నంబర్లు 308/5,6,7,8) లోని 3.07 ఎకరాలను 2019 నుండి కౌలుకు తీసుకుని,దేవాదాయ శాఖ నిర్ణయించిన కౌలును చెల్లిస్తూ,సాగు చేసుకుంటున్నాడని తెలిపారు. ప్రస్తుతం 2023- 2026 వరకు కూడ హరీష్ పేరిట కౌలు ఒప్పందం కొనసాగుతోంద న్నారు.టీడీపీ అధికారంలోనికి వచ్చిన తరువాత గ్రామ పెత్తందారులు దేవదాయ శాఖ అగ్రిమెంట్ ప్రకారం హరీష్ సాగు చేసుకుంటున్న కౌలు భూమిని దౌర్జన్యంగా,బెదిరించి ఇతరుల చేత ఆ భూమిని సాగు చేయిస్తున్నారని ఆరోపించారు.ఇది చట్టరీత్యా నేరమని,పొలాన్ని అన్యాక్రాంతం చేసి సాగు చేస్తున్న వ్యక్తులపై దేవదాయ శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు.దేవదాయ శాఖ భూమి అన్యాక్రాంతం అయిన విషయం పట్ల ఆలయ ఈఓను వివరణ కోరగా మేము ఏమి చేయలేమని, గ్రామంలో పెత్తందారీ వ్యవస్థకు ఎదురు చెప్పలేమని చేతులు ఎత్తివేయడం హాస్యాస్పదమన్నారు. బలహీనుడైన కౌలు రైతుపై గ్రామ పెత్తం దారులు కక్షపూరితంగా వ్యవహరిస్తూ అగ్రిమెంట్‌కు వ్యతిరేకంగా సాగు చేయించడాన్ని ఖండించారు.తనకు న్యాయం చేశారని కౌలు రైతు జిల్లా కలెక్టర్,జిల్లా పోలీస్ అధికారులకు స్పందనలో ఫిర్యాదు చేశారని తెలిపారు.అయితే జిల్లా పోలీస్ అధికారి కార్యాలయం నుంచి స్థానిక పోలీసులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశించ గా,రేపల్లె పోలీసులు కౌలు రైతు హరీష్‌ను బెది రించి బలవంతంగా సమస్య పరిష్కారం అయిందని సంతకాలు చేయించుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు.దీన్ని బట్టి పరిశీలిస్తే స్థానిక పోలీసులు ,దేవదాయ శాఖ అధికారులు గ్రామ పెత్తందారులకు తొత్తులుగా మారారనే విషయం స్పష్టమవుతుందన్నారు. ప్రభుత్వ అధికారులు చట్టపరంగా వ్యవహరించాల్సింది పోయి పెత్తందారులకు వత్తాసు పలకడం ఏమిటని ప్రశ్నించారు.కౌలు రైతు హరీష్‌కు జరిగిన అన్యాయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. సమస్య పరిష్కారం కాకపోతే హరిష్ తరపున పెద్ద ఎత్తున ఉద్యమి స్తా మని హెచ్చరించారు. సీపీఐ నాయకులు గొట్టు ముక్కల బాలాజీ,పి. నాగాంజనేయులు, బాధితుడు హరీష్ పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల ఎదురు చూపు...

- రైతులకు అందని యూరియా
- అధికారులపై అసహనం

విశాలాంధ్ర - పిట్లలవానిపాలెం : మండ లంలో యూరియా కొరత తీవ్రంగా వేధిస్తుంది.ఈ కారణంగా యూరియా ఎక్కడ అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఖరీఫ్ సీజన్‌లో వరి పంట పెరుగుదల దశలో ఉన్న ఈ సమ యంలో యూరియా అవసరం చాలా ఉంది. ఇదిలా ఉండగా శుక్రవారం పిట్లలవానిపాలెం సొసైటీ వద్ద రైతులు యూరియా కోసం బారులు తీరారు.అయితే అక్కడకు వచ్చిన రైతులందరికీ యూరియా అందక నిరాశతో వెను తిరిగారు.యూరియా కోసం రైతులు మండలంలోని పీఏసీఎస్‌లు,రైతు సేవ కేంద్రాల వద్ద గంటల కొద్దీ పడిగాపులు కాస్తున్నా తగినంత యూరియా దొరకడం లేదనీ రైతులు వాపో తున్నారు.అధికారులు మాత్రం ఎకరానికి అర కట్ట యూరియా మాత్రమే వేసుకోవాలని చెప్పడంతో రైతులు ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో యూరియా సరఫరా సజావుగా జరిగేలా చర్యలు తీసు కోవాలని,ప్రతి రైతుకు అవసరమైన పరిమా ణంలో యూరియా అందించే విధంగా సంబంధి త అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రైతులు కోరుతున్నారు.

9న పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర - అద్దంకి : రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 9న అద్దంకి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి టీ.ప్రణయ్,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ లాజరస్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో చెప్పా రు.ఎస్ఎస్‌సి,ఇంటర్,ఐటిఐ డిగ్రీ డిప్లమా చదువు కున్న 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులు వారి యొక్క బయోడేటాతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని వారు పేర్కొన్నారు.

గణేశుడి లడ్డూ రూ.25 వేలు

విశాలాంధ్ర - పిట్లలవానిపాలెం : మండలంలోని చందోలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి నిమజ్జన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నిర్వహించిన లడ్డూ వేలం పాటలో స్వామి వారి లడ్డూను అద్దేపల్లి కృష్ణమూర్తి రూ.25 వేలకు దక్కించుకున్నా రు.స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని భక్తుడు గ్రామస్తులకు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు, యూత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా బీచ్ ఫెస్టివల్‌ను నిర్వహించాలి

కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : బీచ్ ఫెస్టివల్‌ను అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై అధికారులు,వివిధ సంఘాల ప్రతినిధులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు.దక్షిణ భారత స్థాయిలో బీచ్ క్రీడా పోటీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈనెల 26,27,28 తేదీలలో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వేడుకలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.ఫెడ్ లైట్ల మధ్య వాలీబాల్,కోకో,బాక్సింగ్,ఫెన్సింగ్ వంటి క్రీడా పోటీలు భారీ స్థాయిలో నిర్వహించాలన్నారు.ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగలా జరపాలని ఆయన సూచించా రు.సూర్యలంక రామాపురంలో ఈ ఉత్సవాలు జరుగుతాయన్నారు.పర్యాటకుల సౌకర్యార్థం వంద ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు.సాంస్కృతిక కార్యక్రమాల కొరకు తెలుగు సినీ రంగం నుండి కళాకారులను పిలిపిస్తున్నట్లు చెప్పారు.మధ్యలో కొంత సరదాగా ఉండడానికి జబర్దస్త్ బృందాల ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు.గొప్ప గాయకులు ఈ పోటీలకు హాజరుకానున్నారు.సినీ రంగ నటులు, కథానాయకురాలు, ప్రముఖుల సైతం ఈ కార్యక్రమానికి వస్తున్నారని వివరించారు. డాన్సర్లు, మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేయాలన్నారు.తీర ప్రాంతంలో బోట్ల ప్రదర్శన,స్పీడ్ బోట్లు,స్పోర్ట్స్ రైడర్స్,గుర్రాలు,ఒంటెలు ప్రదర్శన ఉంచాలన్నారు.వేడుకలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. 350 మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు.వేలాదిమంది కార్యక్రమానికి హాజరయ్యేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్,జిల్లా పర్యాటకశాఖ అధికారి నాగిరెడ్డి,ఆర్డీవో గ్లోరియా,మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి,కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు పాల్గొన్నారు.